# ప్రేమపిచ్చి

'రంగధామ్'



మానవుడి జీవితంలో చాలావరకూ ఆపదలకు మూలకారణం 'ఊహ' మాత్రమే అన్నారు పెద్దలు. ఈ భావనాశక్తి, అసలుండ కూడదని అనలేదుగాని, తగు మాత్రంగానే ఉండాలని అతిగా వుండ కూడదని చాలామంది అభిప్రాయం. తగు మాత్రం అంటే, సుబ్బారావు అనే ఇరవైయ్యేళ్ళ యువకు డికి, తను భవిష్యత్తులో చాలా గొప్పవాడినవు తాననే నమ్మకంతో బాటు, తనకు కాబోయే భార్య తమ కాలేజీలో మొదటి సంవత్సరం బి. యస్. సి. చదువుతున్న మంజులత అవుతుందని, అసలు మంజులతేననీ, మధురమైన భావనలతో పరవ శించి ఆనందించే వరకూ బాగానే వుంటుంది. అసలు యవ్వనంలో ఈ భావన చాలాముఖ్యం.

కాని భావనారాయణ అనే ఏభైయ్యేళ్ళ వ్యక్తికి మాత్రం ఇది చాలా ఆపదలు తెచ్చి పెట్టింది. ఆయన కెంతసేపూ ఎదుటి వ్యక్తి తనని గురించి ఏమనుకుంటూ వుంటాడా? అన్న ఆలోచనా, బహుశా ఈవిధంగా (తరుచూ చెడ్డగానే) అను కుంటూ వుంటాడనే ఊహా, నిరంతరం బాధిస్తాయి. ఆయన స్థితి పరుడు. పండితుడు. పుస్తకాల షాపు పెట్టుకుని కాలక్షేపం చేస్తున్న, సన్నని పొడుగాటి పెద్దమనిషి కళ్ళజోడు కూడా పెట్టాడు. జీవితంలో ఏలోటూలేదు ఆయనికి కాని పొద్దున్నే కూరగాయలమ్మే వాడో, పాలుపోసేవాడో, మరెవ డొచ్చినా ఆయనకి, 'వీడు తన గురించి ఏమను కుంటాడా?'అన్న ఆలోచనే బాధిస్తూంటుంది.

"వంకాయలు వీశ అరణాలకిస్తావా?" అని ఆయన అడుగుతే, వాడు "లేదు బాబయ్యా, కిట్టదు అర్ధ రూపాయికి తక్కువివ్వను" అంటే ఆయన, "అయితే నీ వుద్దేశం ఏమిటి? నేనేం తెలివి తక్కువ వాణ్ణనా, పేదవాణ్ణనా, అసలు వంకాయ అంటే ఎలా వుంటాయో తెలియని వాణ్ణనా, ఏమిటి నీ వుద్దే శం?"అని అడుగుతాడు.

దానికి వాడు, "అదేటి బాబయ్యా అలాగం టారు. తమ బోటి మారాజులకు బేర మాడ్డ మేటనిగాని, వంకాయలే యెరుగరా!" అంటాడు అలాంటప్పుడు ఆయన కాస్సేపు బేరమాడి కొంటాడే గాని, వాడు వెళ్ళి పోయిన తరువాత, వాడు తన్ను గూర్చి ఏమనుకుంటాడా? అని గంట సేపు

# ప్రేమ విలువ

నాలుగైదు రోజులు గడిచేసరికి మంజులతకు రామారావు తత్వం తెలిసిపోయింది. తన తండ్రికి కూడా కన్పించకుండా మొహం చాటేస్తున్నాడని వినగానే, అతనికి తనయందు నిజమైన ప్రేమ లేదని ఆమెకు బోధపడింది. రామారావుకి కూడా కట్నం యందే కాంక్ష అనీ, తనయందు చూపించిన శ్రద్ధ కేవలం మోసమనీ గ్రహించింది. అసలు మగాళ్లంతా ఇంతే ననుకుంది.

మరో రెండ్రోజులు పోయాక, సుబ్బారావు మంజులత కోసం ఒక చక్కని బహుమానం తీసుకుని వెళ్లాడు. ఆమె మామూలుగానే ఆహ్వానించింది. "మీ నాన్నగారేరీ ?" అనడిగాడు.

"బజారెళ్లారు" అంది.

"అయితే నే చెప్పదల్చుకున్న ముక్కలు నీకే చెప్పేస్తాను."

"ఏమిటవి ?" అని తన సోగ కన్నుల్ని అమాయకంగా పెద్దవిచేసి అడిగింది. సుబ్బారావు ఒక నిముషం ఆమెవైపు చూశాడు. సన్నని నడుమూ విద్యుత్ ఛాయా కల ఆమె విగ్రహంలో, అన్నిటి కన్నా సుబ్బారావుకు నచ్చింది, గులాబీ రేకుల్లాంటి ఆమె బుగ్గలు. అవి తను దూరంనుంచి చూస్తున్నా ఘుమ ఘుమ వాసనలు వెదజల్లుతూ, మెరుస్తూంటాయి. వాటి సోయగం చూస్తూ మైమరిచినా, వెంటనే తను వచ్చినపని జ్ఞాపకం వచ్చి, దిగులుగా "ఏం లాభం ! భగవంతుడు నాకు అందమివ్వలేదు రామారావులా పైకి అందంగా కన్పించలేను. కాని, నాకు హృదయముంది అది నీ పాదాల దగ్గర ఏనాడో పెట్టేశాను. అయినా నీకు భావించిన అభిమానం కలుగలేదు. దానికి కారణం నా నల్లని రూపం. నాకు కట్నం అక్కరలేదు., నాకుకావల్సింది నీ కడగంటి చూపులు చాలు. నిన్ను దేవతలా ఆరాధిస్తున్నాను. కానీ నీ అనుగ్రహం లేందే ఇక్కడ ఉండలేను దూరంగా జనసముద్రంలో కలిసిపోతాను. కలకత్తా కాళిని స్మరిస్తూ జీవితాన్ని ముగిస్తాను" అన్నాడు. మంజులత తల వంచుకుని చిరునవ్వు నవ్వుకుంది సుబ్బారావు నల్లగా ఉన్నా అతని హృదయం మంచిది. కట్నం కోసం, తనను వదులుకున్న రామారావు కన్నా ఇతనే వెయ్యిరెట్లు నయం.

"ఏం ? కలకత్తాలో ఉద్యోగమ్మొందా ?"

"ఆ. మొదట వెళ్లవద్దనుకున్నాను. కానీ, తరువాత ఇక్కడ మరి ఉండలేననిపిస్తోంది అందుకని వెళ్లిపోవా అనుకుంటున్నాను."

"నన్ను కూడా తీసికెళ్తారా ?" అంది చిలిపిగా మంజులత.

"ఆఁ !" అని ఆమెవేపు చూసి, ఆనందంలో ఉక్కిరి బిక్కిరయి "నువ్వు వస్తానంటే - నాకింక కావలసిం దేముంది !" అన్నాడు. అప్పుడే ఇంట్లోకి వస్తున్న భావనారాయణగారు, ప్రక్కనే ఉన్న మేష్టారుతో "మీరు చెప్పినట్లు, కట్నం ప్రసక్తి లేకుండా, మా అమ్మాయిని సుబ్బారావు కిచ్చి వెంటనే పెళ్లి చేసేస్తే, నలుగురూ నా సత్తా గ్రహిస్తారు. అసలు నా గురించి మీ ఉద్దేశం ఏమిటో చెప్పండి" అన్నారు.

మేష్టారు నవ్వుతూ "అబ్బో ! మీరు అన్నంత పని చేసితీరుతారని నాకు గట్టి నమ్మకం ఉందండీ" అన్నారు.

సుబ్బారావు మంజులత వైపు చూశాడు. ఆమె ఇంట్లోకి పారిపోయింది. "అయితే ముహూర్తం పెట్టించండి మామగారూ" అన్నాడు భావనారాయణగారితో.

★


## ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటు గలదు తేలికైనది. ఇందు నుండి వెలువడు నిప్పు రవ్వలు మిమ్ములను కాపాడును.




ధర: 50 షాట్లు గల నెం.33 రు 13/50 జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు. 3/50 అదనపు షాట్లు 100 కి రు 5/–.

SULEKHA TRADERS (APW-13)
Beat No. 13, Alig rh.

## ఇవి చదివేరా?

విద్యాదర్శిని:- మీ పిల్లల బాగుకి పనికొచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ.5-00

చేతిపనులు:- ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందల మంచి సరుకులు చేసే సులభ మార్గాలు రూ 3.50

మంత్రశక్తి:- మీ కోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాలు వాటి గొప్ప రహస్యాలు, సాధన మార్గాలు. రూ.3-50


జీవిత రహస్యాలు. మీ దాంపత్య సుఖానికి వెంటనే తెలుసుకో దగ్గ అనేక కామ సూత్రాలు రూ.3-50

యువతి - స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50.

సంతానము - అవుసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు రూ 3-50

పోష్టుఖర్చులు చిత్రం, దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్రకు వ్రాస్తే వి పి. పోష్టుద్వారా పంపబడును.

# నాణ్యత మరియు పొదుపు కుటుంబం అంతటికి




# కాల్గేట్

బహుళ విధోపయోగ టాల్కు

అపురూపమైన పువ్వుల శాశ్వత సువాసనగలది !